This Question Paper contains 4 Printed Pages.

# 21T(A)

## SOCIAL STUDIES, Paper - I

**(Resources Development and Equity)**

*(Telugu version)*

**Parts A and B**

***Time : 2 hrs. 45 min.]*** ***[Maximum Marks : 40***

**సూచనలు:**

(1) మీకివ్వబడిన **2** గం॥ **45** ని॥ల సమయంలో **15** ని॥ల సమయం ప్రశ్నపత్రం చదివి, అవగాహన చేసుకోవడానికి కేటాయించబడినది.

(2) మీకిచ్చిన సమాధాన పత్రంలో **Part-A** కు చెందిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

(3) **Part-B** కు చెందిన ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్నపత్రంలో సూచించిన స్థలంలో రాసి **Part-A** కు చెందిన సమాధాన పత్రానికి జతపరచండి.

(4) **Part-A** లో మూడు సెక్షన్లు I, II, III ఉన్నాయి.

(5) సెక్షన్ - III లోని ప్రతి ప్రశ్నకు అంతర్గత వెసులుబాటు (internal choice) కలదు.

(6) మీకివ్వబడిన భారతదేశ పటమును **Part-A** సమాధాన పత్రానికి జతచేయండి.

---

## Part - A

***Time : 2 hrs. 15 min.*** ***Marks : 35***

### SECTION - I

*7×1=7*

**సూచనలు :**

*(i)* **అన్ని** ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

*(ii)* ప్రతి ప్రశ్నకు **ఒక** మార్కు.

*(iii)* ప్రతి ప్రశ్నకు 1–2 వాక్యాలలో సమాధానం రాయండి.

**1.** అండమాన్ నికోబార్ దీవుల, లక్షదీవుల నైసర్గిక లక్షణాల మధ్య గల ఏదేని ఒక భేదాన్ని పేర్కొనండి.

**2.** అంతిమ వస్తువులకు రెండు ఉదాహరణలు ఇవ్వండి.

3. అంతర్జాతీయ వలసలకు ఒక కారణాన్ని వ్రాయండి.

★ **క్రింది పట్టికను పరిశీలించి 4, 5 ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము.**

**జనగణన – 2011, కేరళ–బీహార్ అక్షరాస్యతా రేటుకు సంబంధించిన దత్తాంశం**

| స్థానం | రాష్ట్రం | అక్షరాస్యతా శాతం | పురుషుల అక్షరాస్యతా శాతం | స్త్రీల అక్షరాస్యతా శాతం |
|---|---|---|---|---|
| 1 | కేరళ | 94% | 96% | 92% |
| 36 | బీహార్ | 64% | 73% | 53% |

4. పై పట్టిక దేని గురించి తెలుపుతోంది?

5. స్త్రీలలో అక్షరాస్యత రేటు తక్కువగా ఉండడానికి గల ఒక కారణము పేర్కొనుము.

6. 'వ్యవసాయం ప్రాముఖ్యత' గురించి ఒక నినాదం రాయండి.

7. ఒకవేళ నీవే అడవుల నరికివేతను నివారించే అధికారివి అయివుంటే, దానికై నీవు తీసికొనే రెండు చర్యలను పేర్కొనుము.

## SECTION - II

*6×2=12*

**సూచనలు :** *(i)* **అన్ని** ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

*(ii)* ప్రతి ప్రశ్నకు **రెండు** మార్కులు.

*(iii)* ప్రతి ప్రశ్నకు 4–5 వాక్యాలలో సమాధానాలు రాయండి.

8. తెలంగాణ అవుట్‌లైన్ పటాన్ని గీసి, ఒక పొరుగు రాష్ట్రాన్ని గుర్తించండి.

9. గ్రామాలలో మహిళా మండళ్ళను క్రియాశీలం చేసేలా ఒక కరపత్రం తయారు చేయండి.

10. ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణాలో భూగర్భజల మట్టం మెరుగు పరచడానికి కొన్ని సలహాలను ఇవ్వండి.

11. నేటి కాలంలో సుస్థిరాభివృద్ధిపై దృష్టి నిలపవలసిన అవసరమెందుకు ఏర్పడింది?

12. నైరుతి ఋతుపవనాల గురించి క్లుప్తంగా వ్రాయండి.

13. ఉత్పత్తి కారకాలలో ఒకదాని గురించి వివరించండి.

## SECTION - III

$4 \times 4 = 16$

**సూచనలు :** (i) **అన్ని** ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

(ii) ప్రతి ప్రశ్నకు **నాలుగు** మార్కులు.

(iii) ప్రతి ప్రశ్న నుండి అంతర్గతంగా ఒకదానిని ఎన్నుకొని సమాధానం రాయండి.

(iv) ప్రతి ప్రశ్నకు 8–10 వాక్యాలలో సమాధానాలు రాయండి.

**14.** ప్రజాపంపిణీ వ్యవస్థ పేదవారికి ఆహార అందుబాటును ఎలా కలిగిస్తుందో విశ్లేషించుము.

**(లేదా)**

హిమాలయ నదీ వ్యవస్థల గురించి వివరించుము.

**15.** మీకివ్వబడిన భారతదేశ పటంలో ఈ క్రింది వానిని గుర్తించుము.

(i) భారత ప్రామాణిక రేఖాంశం

(ii) వేదేని ఒక తీరము

(iii) గంగా సింధు మైదానం

(iv) పశ్చిమ కనుమలు

**(లేదా)**

(a) కర్కటరేఖ

(b) హిమాచల్ ప్రదేశ్ రాజధాని

(c) మాల్వా పీఠభూమి

(d) ఇందిరా పాయింట్

**16.** క్రింది పేరాగ్రాఫ్‌ను చదివి, వ్యాఖ్యానించుము.

గత 50 సంవత్సరాలలో అభివృద్ధి చెందిన దేశాలలో పారిశ్రామిక రంగం నుంచి సేవల రంగానికి ప్రాధాన్యత మారుతోంది. మొత్తం ఉత్పత్తిలో సేవారంగం ప్రముఖ స్థానంలో ఉంది. పని చేసే వాళ్ళల్లో కూడా ఇప్పుడు ఎక్కువ మంది సేవల రంగంలో ఉపాధి పొందుతున్నారు. ఉత్పాదక కార్యకలాపాలలో అధిక భాగం ఇప్పుడు వస్తువుల ఉత్పత్తి కాకుండా సేవలు అందించడంలో ఉన్నాయి.

**(లేదా)**

**(లేదా)**

క్రింది పేరాగ్రాఫ్‌ను చదివి, వ్యాఖ్యానించుము.

సమాచార, భావ ప్రసార సాంకేతిక రంగంలో అభివృద్ధి ఇంకా గణనీయంగా, వేగంగా ఉన్నది. టెలికమ్యూనికేషన్ సేవలను ప్రపంచంలో ఒకరితో ఒకరు మాట్లాడుకోవడానికి మారుమూల ప్రాంతాల నుండి కూడా సమాచారాన్ని వెంటనే గ్రహించడానికి ఉపయోగించుకుంటున్నారు.

17. దిగువ గ్రాఫ్‌ను పరిశీలించి, విశ్లేషించండి.




**(లేదా)**

క్రింది పట్టికను పరిశీలించి, విశ్లేషించండి.

**రైతులు సాగుచేసే భూమి వివరాలు తెలిపే దత్తాంశం**

| రైతుల రకాలు | సాగుభూమి విస్తీర్ణం | రైతుల శాతం | సాగుభూమి శాతం |
|---|---|---|---|
| చిన్న రైతులు | 2 హెక్టార్ల కంటె తక్కువ | 87% | 48% |
| మధ్య తరగతి, పెద్ద రైతులు | 2 హెక్టార్ల కంటె ఎక్కువ | 13% | 52% |